'ఆహా'ర ప్రియులూ..బహుపరాక్..!

జూబ్లీహిల్స్, జూన్ 17, ప్రభాతవార్తః

నగరవాసి జిహ్వాచాపల్యంతో నగరంలో వివిధ ఆహార పదార్థాలను రుచి చూసేందుకు ఇష్టపడుతుంటారు.. చిన్న నుంచి మొదలుకొని పేరుమోసిన ఆతిథ్య కేంద్రాల్లో ఇప్పుడు ఆహార కల్తీ ఆహారప్రియులను ఆందోళనకు గురిచేస్తుంది.. ఏం తింటున్నామనే ఆందోళన కలిగిస్తుంది.. నగరంలో తాజాగా పేరుమోసిన హోటల్‌లో నాణ్యత లోపించిన క్యాబేజీ, ఆలుగడ్డలను అధికారులు గుర్తించారు.. మరో పిజ్జా కేంద్రంలో నాణ్యతలోపంతో ఉన్న ఆహారపదార్థాలతోపాటు బొద్దింకలు చుట్టూ తిరగడాన్ని అధికారులు గుర్తించి కేసులు నమోదు చేశారు.. అధికారులు చేస్తున్న తనిఖీల్లో వెలుగుచూస్తున్న ఆహార కల్తీ బాగోతాలు ఇప్పుడు నగరవాసిని కలవారినిక గురిచేస్తున్నాయి.

వెలుగుచూస్తున్నాయిలా..

నగరంలో ఆహార కల్తీ ముఠాలపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్న కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల బేగంబజార్‌లో టాస్క్‌ఫోర్స్, హెచ్‌ఫాస్ట్ బృందాలు నిర్వహించిన తనిఖీల్లో 45 ఫుడ్ అవుట్‌లెట్లు, 8 తయారీ యూనిట్లలో అక్రమాలు గుర్తించి 825 కిలోల అనుమానాస్పద పనీర్‌ను స్వాధీనం చేసుకున్నాయి. చీజ్ అనలాగ్‌ను పనీర్‌గా విక్రయించడం, స్టార్చ్, నాన్‌మిల్క్ ఫ్యాట్స్, అధిక నీరు, సింథటిక్ పాలతో పనీర్ తయారు చేయడం, ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుండా యూనిట్లు నిర్వహించడం వంటి అక్రమాలు బయటపడ్డాయి. ఇదే సమయంలో జూబ్లీహిల్స్‌లోని ప్రముఖ పిజ్జా అవుట్‌లెట్‌లో బొద్దింకలు, గడువు ముగిసిన ఆహార పదార్థాలు, అపరిశుభ్ర ఫ్రీజర్లు, బల్లుల విసర్జనలు, వెజ్-నాన్‌వెజ్ పదార్థాలను ఒకే ఫ్రీజర్‌లో నిల్వ చేయడం వంటి తీవ్ర పరిశుభ్రత లోపాలు ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో వెలుగుచూశాయి. చేపల మార్కెట్‌లో కుళ్లిపోయిన చేపలు, రొయ్యలు విక్రయిస్తున్న రెండు దుకాణాలను సీజ్ చేసి, ట్రేడ్ లైసెన్స్‌లను రద్దు చేయడం కూడా ప్రజారోగ్యంపై అధికారుల ఆందోళనను ప్రతిబింబిస్తోంది. ఇవి ఒక్కటే కాదు. గత కొద్ది నెలలుగా నగరంలో కల్తీ నెయ్యి, ఖోవా, వంటనూనెలు, అల్లంవెల్లుల్లి పేస్ట్, గడువు ముగిసిన మసాలాలు, నాసిరకం బేకరీ ఉత్పత్తులు, కృత్రిమ రంగులతో తయారైన స్వీట్లు, నాణ్యతలేని పాల ఉత్పత్తులు, కల్తీ మిర్చి పొడి, అపరిశుభ్ర మాంసాహార నిల్వలు వంటి అనేక కేసులు వెలుగుచూశాయి.

జరభద్రం..

ఇటీవల జూబ్లీహిల్స్‌లోనూ ఒక పోలీసు అధికారి ఒక హోటల్ నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకున్నారు. అది కాస్త వాసన రావడంతో పోలీసు అధికారి కంగుతిన్నారు. బంజారాహిల్స్‌లోనూ జొమాటో ద్వారా సండే బిర్యానీ ఆర్డర్ పెట్టుకున్న ఒక వినియోగదారుడికి ఫ్రిజ్‌లో పెట్టిన బిర్యానీని వేడి చేసి పంపారు. అతని ఫిర్యాదుతో దాదాపు 50కిపైగా బిర్యానీ పాకెట్లను ఫ్రిజ్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించి కేసు నమోదు చేశారు. పెద్ద హోటల్ కదా అని వెళ్తున్న చాలా మంది ఆహారప్రియులు ఇప్పుడు ఆలోచించుకొని వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నగరంలోని జూబ్లీహిల్స్, మదీనాగూడలతోపాటు మరో మూడు ప్రాంతాల్లో ఉన్న ఒక పెద్ద హోటల్‌లో సైతం కిచెన్‌లో ఉపయోగించే పదార్థాలు కుళ్లిన స్థితిలో ఉన్నట్లు అధికారుల దాడుల్లో గుర్తించారు. అందుకే ఇప్పుడు ఏ హోటల్‌కు వెళ్లాలన్నా నగరవాసి కాస్త ఆలోచించి జాగురతతో అడుగుపెట్టి వెళ్లండి. వీలైతే కిచెన్‌లోకి వెళ్లి చూడాలని, లేదంటే ఆ హోటల్‌లో తినడానికి నిర్భయంగా నిరాకరించడమే కాకుండా తమకు తెలియజేయాలని హెచ్‌ఫాస్ట్ అధికారి ఒకరు తెలిపారు.

- కల్తీ ఉత్పత్తులతో బేజార్
- హోటళ్లలో వెలుగుచూస్తున్న గడువు ముగిసిన పదార్థాలు
- కిచెన్‌లో దర్శనమిస్తున్న బొద్దింకలు, బల్లుల వ్యర్థాలు

కేసులు ఇలా..

ఈ ఏడాది మార్చి చివరి నాటికి హైదరాబాద్ హెచ్‌ఫాస్ట్ బృందాలు నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో 61 కేసులు నమోదు చేసి 64 మందిని అరెస్టు చేయగా, సుమారు 15 టన్నుల కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. మరోవైపు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జనవరి నుంచి ఏప్రిల్ వరకు 22 కేసులు నమోదు చేసి 28 మందిని అరెస్టు చేశారు. సుమారు రూ.64 లక్షల విలువైన కల్తీ ఆహార పదార్థాలు, యంత్రాలు, వాహనాలను స్వాధీనం చేసుకోవడం నగరంలో ఆహార కల్తీ వ్యాపారం ఎంత విస్తృతంగా ఉందో తెలియజేస్తోంది. ఆహార కల్తీ ఇప్పుడు కేవలం నిబంధనల ఉల్లంఘనగా కాకుండా ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారిందని వైద్యులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. రసాయనాలు కలిపిన పాల ఉత్పత్తులు, కుళ్లిపోయిన చేపలు, గడువు ముగిసిన ఆహార పదార్థాలు, అపరిశుభ్రంగా తయారయ్యే ఆహారం తీసుకోవడం వల్ల ఫుడ్ పాయిజనింగ్‌తో పాటు కాలేయం, మూత్రపిండాలు, జీర్ణవ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావాలు పడే ప్రమాదం ఉందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

అమ్మ ప్రేమకు దూరంగా..!

-ఉద్యోగ ఒత్తిళ్లతో పిల్లలకు దూరమవుతున్న పేరెంట్స్
-పిల్లల కేర్ కోసం' డేకేర్ 'లలో వేస్తున్న వైనం
-పూర్తిస్తాయిలో ప్రేమ పంచలేకపోతున్న తల్లిదండ్రులు

హైదరాబాద్, జూన్ 18,ప్రభాతవార్త;

నగరంలో రోజు రోజుకి డేకేర్ కల్చర్ పెరుగుతుంది. చాలా కుటుంబాలలో భార్యభర్తలు ఉద్యోగరిత్యా ఒత్తిళ్లతో వారి పిల్లలకు దూరమవుతున్నారు.ముఖ్యంగా ఐటీ, టీచింగ్,ఇతర ప్రైవేట్ రంగాలలో పనిచేసే ఉద్యోగులు పిల్లల పరిస్థితి దీనంగా మారింది. చాలా మంది సాధారణ, మధ్యతరగతి కుటుంబాలలో భార్యభర్తలు ఇద్దరు ఉద్యోగం చేస్తే తప్ప జీవనయానం ముందుకు సాగలేని పరిస్థితి ఉంది. ఉదయం లేవగానే వారు హడవుడిగా రెడీఅయ్యి తమ కార్యాలయాలకి వెళ్ళిపోతుంటారు. ఈ బిజీలో వారి పిల్లల ఆలనపాలన చూసుకోవటం కష్టతరంగా మారడంతో, చాల మంది 'డేకేర్' సెంటర్లలో వేస్తున్నారు. మరికొందరు పిల్లలను చూసుకోవడానికి ఇంట్లోనే ఆయాలను పెట్టుకుంటున్నారు. కొంత మంది... బంధువులు, తెలిసిన వాళ్ల ఇళ్లలో విడిచిపెట్టి ఆఫీసులకు వెళ్ళిపోతున్నారు.తల్లిదండ్రులు సాయంత్రం ఆఫీస్ నుంచి తిరిగి వచ్చేటపుడు పిల్లలను తెచ్చుకుంటున్నారు. అప్పటికే ఉదయం నుంచి ఆఫీస్‌లో అలసిపోయిన పేరేంట్స్ ఇంటికి వచ్చాక పిల్లలను పట్టించుకునే పరిస్థితి కనిపించడంలేదు. ఏదో ఒకటి తినిపించి పిల్లలను పడుకోపెడుతున్నారు. దాంతో పిల్లలకి, తల్లి దండ్రులు ప్రేమ అనురాగాలు పంచలేపోతున్నారు. సెలవు దినంలో కూడా ఆఫీస్‌కు సంబంధించిన ఏదో ఒక ఫెండింగ్ వర్క్ చేసుకుంటూ పనిలో నిమగ్నమవుతున్నారు. ఆరోజు కూడా పిల్లలతో సరైన సమయాన్ని కేటాయించలేని తల్లిదండ్రులు నగరంలో చాలా మంది ఉన్నారు.ఈ విధంగా తల్లిదండ్రులు పిల్లలకు దూరంగా ఉండటం వలన వారి మానసిక, శారీరక ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని నిపుణులు తెలుపుతున్నారు. పేరెంట్స్ పిల్లలతో గడిపే సమయాన్ని బట్టే పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంపొందించటం, ఒంటరితనం పోగొట్టడానికి దోహదం చేస్తాయని పలు అధ్యాయనాలు చెబుతున్నాయి. చిన్నప్పుడు ఈ విధంగా పెరిగిన పిల్లలు, పెద్దయ్యాక చెడు వ్యసనాలకు బానిసలుగా మారే ప్రమాదం ఉందని పలువురు సీనియర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తల్లిదండ్రులకు నిపుణుల సూచనలు..

-ఎన్ని పనులున్నా... తల్లిదండ్రులు ప్రతిరోజూ కొంత సమయాన్ని పిల్లలతో గడిపేందుకు కేటాయించాలి.
-ప్రతిరోజూ పిల్లలతో కలిసి భోజనం చేసే ప్రయత్నం చేయ్యాలి.
-సెలవు రోజున తమ పనులను త్వరగా ముగించుకొని, పిల్లలను బయటకు తీసుకెళ్తుండాలి. అప్పుడే పిల్లలలో ఒంటరి అనే భావన తొలగిపోతుంది.
-పిల్లలను తరచూ కంప్యూటర్లు, ఫోన్లు, టీవిలకే పరిమితం చేయకుండా, అప్పుడప్పుడు ఆట మైదానాలలోకి తీసుకువెళ్లి ఆడిపిస్తూ ఉండాలి.
-పిల్లలు మారం చేసినా...తల్లిదండ్రులే స్వయంగా తినిపించటం వలన వారికి సంపూర్ణ ఆరోగ్యం, ఉత్తేజం లభిస్తుంది.
-ప్రతిరోజూ వీలైనంతం ఎక్కువసేపు పిల్లలతో మాట్లాడుతుండాలి. దాంతో పిల్లల మెదడు చురుకుగా పనిచేస్తుంది.

రామాంతాపూర్ చెరువు పునరుద్ధరణకు హైడ్రా శ్రీకారం

-పనులు ప్రారంభించిన కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, జూన్ 18,ప్రభాతవార్త:

వరద కట్టడితో పాటు.. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న హైడ్రా మరో చెరువు పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది. ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ చెరువు పునరుద్ధరణ పనులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ గురువారం ప్రారంభించారు. తొలుత భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. సకల జీవకోటికీ ప్రాణాధారమైన చెరువుల పరిరక్షణతో పాటు.. పునరుద్ధరణకు పెద్ద పీట వేస్తున్న హైడ్రా మొదటి విడతలో 6 చెరువులను పూర్తి చేసిన విషయం విధితమే. రెండో విడతగా మరో 14 చెరువులను హైడ్రా పునరుద్ధరిస్తోంది. రెండోవిడతలో భాగమైన రామంతాపూర్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ విస్తీర్ణం 30 ఎకరాలు కాగా..16 ఎకరాల వరకూ కబ్జాకు గురైంది. ఇందులో 12 ఎకరాల్లో శాశ్వత కట్టడాలు వచ్చేశాయి. వీటి జోలికి హైడ్రా వెళ్లలేదు. మరో 4 ఎకరాల మేర తాత్కాలిక షెడ్డులు, గుడిసెలున్నాయి. వీటిని ఖాళీ చేయించి చెరువు పునరుద్ధరణకు 18 ఎకరాలకు పైగా భూమిని హైడ్రా అందుబాటులోకి తెచ్చింది. దాదాపు రూ.19 కోట్ల వరకు వ్యయం చేయనున్నారు. చెరువు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందితే ఈ ప్రాంతంలో వరదల ముప్పు తగ్గి, భూగర్భ జలాల మట్టం మెరుగుపడేందుకు దోహదపడుతుంది. అలాగే పరిసర ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యతను కాపాడడంలోనూ ఈ చెరువు కీలక పాత్ర పోషించనుంది

గుడిసె వాసులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు..

పూజచేసి పనులు ప్రారంభిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

వర్షాకాలం చెరువు నిండితే గుడిసెలు మునిగిపోయేవి. అక్కడ నివసిస్తున్న వారు ప్రతి ఏటా చాలా అవస్థలు పడుతుండేవారు. చెత్త సేకరణతో పాటు.. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారి అవస్థలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంది. గుడిసెల్లో నివాసం ఉంటున్న వారితో నేరుగా హైడ్రా మాట్లాడింది. వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని చెప్పింది. దీంతో అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చెరువు పునరుద్ధరణ, విస్తరణకు సహకరించారు. సుమారు 36 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా హైడ్రా చర్యలు తీసుకుంది.

రేపటి నుంచి టిటిడి వార్షిక బ్రహోత్సవాలు

సైఫాబాద్, జూన్ 18 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్‌లోని టిటిడి బాలాజీ భవన్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం 21వ వార్షిక బ్రహోత్సవాలు ఈ నెల 20వ తేదీ నుంచి 24 వరకు అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చురుకుగా కొనసాగుతున్నాయి. దేవాలయానికి రకరకాల రంగులు, విద్యుత్ దీపాలతో అలంకరణ, చలువ పందిర్లు, ముత్యాల ముగ్గులతో దేవాలయం కళకళలాడుతున్నది. భక్తుల రద్దిని తట్టుకునేలా క్యూలైన్‌ల ఏర్పాట్లు కూడా కొనసాగాయి. ఈ నెల 19వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అంకురార్పణ కార్యక్రమం కొనసాగుతుంది. 20వ తేదీ ఉదయం నుంచి శ్రీవారికి సుప్రభాతం, సర్వదర్శనం, సహస్రదీపాలంకరణ, ఏకాంత సేవ తదితర పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. 20వ తేదీ ఉదయం దేవాలయం ప్రాంగణంలో ధ్వజారోహణ జరుగుతుంది. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు శేష వాహనంపైన, సాయంత్రం హనుమంత వాహనంపైన పురవీధుల్లో ఊరేగింపు కొనసాగుతుంది. 21వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం చంద్రప్రభ వాహనంపైన, 22వ తేదీ ఉదయం గజ వాహనంపైన ఊరేగింపు కొనసాగుతుందని, అనంతరం శాంతి కళ్యాణం, సాయంత్రం గరుడ వహనంపై ఊరేగింపు జరుగుతుంది. 23వ తేదీ ఉదయం పురవీధుల్లో రథోత్సవం, సాయంత్రం అశ్వవాహనంపైన శ్రీవారి ఊరేగింపు, 24వ తేదీన స్వామివారికి చక్రస్నానం, సాయం త్రం శ్రీపుష్పయాగం, ధ్వజా అవరోహనం కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఎఈవో యు.రమేష్ వివరించారు. ప్రతి రోజు ఉదయం అల్పాహారంతోపాటు మధ్యాహ్నం, రాత్రికి భక్తులకు తీర్థ ప్రసాదలతోపాటు అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు లాల్‌దర్వాజా మహంకాళికి మహా హారతి

చాంద్రాయణగుట్ట, జూన్ 18, ప్రభాతవార్త : తెలంగాణాలోనే చారిత్రక ప్రసిద్ధిగాంచిన లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిణి మహంకాళి దేవాలయాన్ని ఆషాఢ మాస బోనాల ఉత్సవాలకు ముస్తాబు చేస్తున్నట్లు ఆ ఆలయ చైర్మన్ జి. అరవింద్ కుమార్ గౌడ్ తెలిపారు. గురువారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రానున్న బోనాలకు చేపడుతున్న పనులను వివరించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ 16న నిర్వహించిన ఆలయ కమిటీ సర్వసభ్య సమావేశంలో పలు నిర్ణయాలు చేసినట్లు వెల్లడించారు. భక్తుల సౌకర్యార్థం, ఆలయ ఆదాయ నిర్వాహణలో పారదర్శకత కోసం హుండీని పునరుద్ధరించాలని, యేడాది పొడవున ప్రతి శుక్రవారం రాత్రి 8.45గంటలకు మహా హారతి, ప్రసాద వితరణ ఉంటుందని, మహా హారతిని ఈనెల 19వ తేదీ శుక్రవారం నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు. జంట నగరాలలోని అమ్మవారి భక్తులు మహా హారతిలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. న్యూ ఢిల్లీలో లాల్‌దర్వాజా బోనాలను జూలై 20, 21, 22 తేదీలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవాలలో 150 మంది సాంస్కృతిక శాఖ కళాకారులు, 150 మంది భక్తులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొంటారన్నారు. అమ్మవారికి భక్తులు అందించే కానుకలను హుండీలో మాత్రమే వేయాలని, ఎవరికి నేరుగా ఇవ్వవద్దని కోరారు. బంగారు, వెండి కానుకలను ఆలయ అర్చకులకు అందజేసి, వాటికి సంబంధించిన ఫోటోను, అధికారిక రశీదను తీసుకోవాలని సూచించారు. ఆదాయ వ్యయాల పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

25న ఖైరతాబాద్ మహా గణపతి కర్ర పూజ

ఖైరతాబాద్, జూన్ 18, (ప్రభాతవార్త): రాష్ట్రంలోనే అత్యంత భారీగా ప్రతిష్ఠించే ఖైరతాబాద్ మహా గణపతి ఉత్సవాలకు శ్రీకారం చుడుతూ ఈ నెల 25వ తేదీ గురువారం సాయంత్రం 5:30 గంటలకు కర్ర పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు సింగరి రాజ్‌కుమార్, మంగలారపు మహేష్ యాదవ్ తెలిపారు. ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులను ఆకర్షించే ఖైరతాబాద్ మహా గణపతి విగ్రహ నిర్మాణ పనులకు ఆధ్యాత్మిక ఆరంభంగా నిర్వహించే కర్ర పూజకు విశిష్ట స్థానం ఉందన్నారు. వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, విగ్రహ నిర్మాణానికి అవసరమైన కలపకు పూజలు చేయనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు, గణేష్ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని తెలిపారు. గతంలో మాదిరిగానే ఈ ఏడాది కూడా ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.భక్తులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కర్ర పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు.

విద్యార్థులకు భోజనం అందించడం అభినందనీయం

-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

విద్యార్థులతో కల్సి మధ్యాహ్న భోజనం చేస్తున్న కెటిఆర్.

బేగంపేట జూన్ 18,ప్రభాతవార్త

పాఠశాలకు వచ్చే విద్యార్థులకు తలసాని ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం అభినందనీయమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రశిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.సనత్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్,సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్‌లతో కల్సి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు.గురువారం బేగంపేట లోని స్వామి రామానంద తీర్థ పాఠశాలలో సీల్ వెల్ కార్పోరేషన్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలోని విధ్యార్థులకు పుస్తకాలు,బ్యాగులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సీల్ వెల్ సంస్థ అధినేత సుబ్బారావును కేటీఆర్ సన్మానించి అభినందించారు.అనంతరం స్కూల్ లోని 240మంది విధ్యార్థులకు తలసాని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని కేటీఆర్ ప్రారంభించి విధ్యార్థులతో కల్సి భోజనం చేసారు.తలసాని ట్రస్ట్ ఆధ్వర్యంలో విధ్యార్థులకు నాణ్యమైన,రుచికరమైన భోజనాన్ని వడ్డించడం పట్ల ఎమ్మెల్యే తలసానిని కేటీఆర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహకులు ఎమ్మెల్సీ సురభి వాణీదేవి,మాజీ కార్పోరేటర్లు టి. మహేశ్వరి,నామన శేషుకుమారి,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,కొలను బాలిరెడ్డి,గుర్రం పవన్ కుమార్ గౌడ్,టి.శ్రీహరి,ఆకుల హరి కృష్ణ,వెంకటేషన్ రాజు,కిషోర్,ప్రవీణ్‌రెడ్డి,నాగులు,శేఖర్,ఆరీఫ్,అశోక్ యాదవ్,కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- అధికారులకు సిఎంసి కమిషనర్ సృజన ఆదేశం
-ఎమ్మెల్యే గాంధీతో కలిసి హెచ్‌సిటీ పనులపై సమీక్ష

అంజయ్యనగర్‌లో వర్యటిస్తున్న కమిషనర్ సృజన, ఎమ్మెల్యే గాంధీ

హైదరాబాద్, జూన్ 18,ప్రభాతవార్త:

హెచ్‌సిటీపనులు త్వరగా పూర్తిచేసేందుకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. ఈమేరకు గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీతో కలిసి కొండాపూర్ అంజయ్యనగర్‌లోని హెచ్‌సిటీ ప్రాజెక్టు.. ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన ప్రారంభించేందుకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత రోడ్డు విస్తరణ ద్వారా ..కొండాపూర్ మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు వాహనదారులకు మెరుగైన రాకపోకల సౌకర్యం కలగనున్నట్లు తెలిపారు.పనుల అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో ఏఐ ఆధారిత వైద్య పరిశోధనలకు శ్రీకారం

- తీవ్రమైన వ్యాధులు తొలిదశలో గుర్తింపు

కార్యక్రమంలో పాల్గొన్న నిమ్స్, ఐఐఎస్‌సీ వైద్యులు.

జూబ్లీహిల్స్, జూన్ 18, ప్రభాతవార్తః

తీవ్రమైన వ్యాధులను తొలిగానే గుర్తించేందుకు నిమ్స్, ఐఐఎస్‌సీ సంయుక్త ఆధ్వర్యంలో కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ఆధారిత వైద్య పరిశోధనలకు శ్రీకారం చుట్టాయి. ఆరు నెలల నిర్ణీత వ్యవధిలో ఈ ప్రాజెక్టు తొలిదశను పూర్తిచేయాలని నిర్ణయించారు. క్లినికల్ డాటా విశ్లేషణ, ఏఐ ఆల్గోరితమ్‌ల రూపకల్పన, ప్రాథమిక నమూనాల అభివృద్ధిని ఇక్కడ చేపట్టనున్నారు. ఇందులో భాగంగానే గురువారం ఐఐఎస్‌సి శాస్త్రవేత్తల బృందం నిమ్స్‌ను సందర్శించి విస్తృతమైన చర్యలు జరిపింది. నిమ్స్ డీన్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రొమ్ము, నోటి క్యాన్సర్, మూత్రపిండాల సంబంధిత వ్యాధులు, గుండెజబ్బులు, ఉబకాయం తదితర వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించడంతోపాటు ఖచ్చితమైన, వేగవంతమైన నిర్ధారణ చేసి రోగులకు సరైన చికిత్సను అందించవచ్చన్నారు. ఇందులో కృత్రిమ మేధస్సు ఆధారిత సాధనాలు(ఏఐ టూల్స్) కీలక పాత్ర పోషిస్తాయన్నారు. నిమ్స్, ఐఐఎస్‌సి సంయుక్త పరిశోధన ద్వారా వినూత్న ఏఐ నమూనాల అభివృద్ధి సైతం సాధ్యమవుతుందన్నారు. వ్యాధుల నిర్ధారణ, ప్రమాద తీవ్రత, వ్యాధి స్థితి, పురోగతి, చికిత్స విధానాల కోసం ఈ నమూనాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తద్వారా వైద్యులు క్లినికల్ నిర్ణయాలు తీసుకోవడంతోపాటు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. సమావేశంలో నిమ్స్ నుంచి డాక్టర్ లిజా, డాక్టర్ భూషణ్ రాజు, డాక్టర్ అనూ కపూర్, డాక్టర్ సుబ్బలక్ష్మి, డాక్టర్ సుజాత పట్నాయక్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అన్నీ, డాక్టర్ రవితేజ, డాక్టర్ పాయల్‌తోపాటు ఐఐఎస్‌సీ నుండి డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ హేమ, డాక్టర్ అనఘ తదితరులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వర్షం..

-లోతట్టు ప్రాంతాలు జలమయం
-రోడ్లపై నీరు..వాహనదారులకు ఇబ్బందులు

హైదరాబాద్,జూన్ 18, ప్రభాతవార్త:

నగరంలో గురువారం కురిసిన భారీ వర్షం కారణంగా సాధారణ జనజీవనం తీవ్రంగా ప్రభావితమైంది.నగరంలోని అనేక ప్రాంతాల్లో రహదారులపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన వర్షం పలు ప్రాంతాల్లో కుండపోతగా కురిసింది. పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, టోలిచౌకి, యూసఫ్‌గూడ, బోరబండ, ఎర్రగడ్డ, కూకట్‌పల్లి, మాదాపూర్, హైటెక్ సిటీ తదితర ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. వర్షం కారణంగా ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ రద్దీ పెరిగింది. ముఖ్యంగా ఐటీ సంస్థలు అధికంగా ఉన్న కారిడార్ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు మందగించాయి. కాలనీల్లోకి కూడా వర్షపు నీరు చేరడంతో కొన్ని లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి వచ్చింది. కార్యాలయాల నుంచి ఇంటికి తిరిగి వెళ్తున్న ఉద్యోగులు ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇబ్బందులు పడ్డారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం కొనసాగాలి

-టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కె. బోస్

టీఎన్‌టీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు.

చిక్కడపల్లి , జూన్ 18 (ప్రభాతవార్త) : కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా టీఎన్‌టీయూసీ పనిచేస్తుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం తెలంగాణ తెలుగుదేశం పార్టీ అనుబంధ టీఎన్‌టీయూసీ ముఖ్య నాయకుల సమావేశం ఎం.కె. బోస్ అధ్యక్షతన జరిగింది. కార్మికుల సమస్యలు, సంఘ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం టీడీపీ ఎప్పటికప్పుడు కృషి చేస్తోందన్నారు. కార్మికులు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించడంలో టీడీపీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి టీఎన్‌టీయూసీ నాయకులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం టీఎన్‌టీయూసీ నిరంతరం పోరాడుతోందని, వివిధ రంగాల్లో సంఘ విస్తరణకు చర్యలు చేపడుతున్నామని టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కె. బోస్ తెలిపారు. జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసి కార్మిక చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ నాయకులు, టీఎన్‌టీయూసీ ప్రతినిధులు, వివిధ జిల్లాల కార్మిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పలువురు కార్మిక నాయకులు టీఎన్‌టీయూసీలో చేరగా, వారికి పార్టీ నాయకులు కండువాలు కప్పి ఆహ్వానించారు.

పదోన్నతులతోపాటు భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి

టిఎన్‌జిఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ సన్మానం చేస్తున్న విద్యాశాఖ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ తదితరులు

గన్‌ఫౌండ్రి,జూన్ 18ప్రభాతవార్త: విద్యాశాఖ విభాగంలో వివిధ హోదాలో విధులను నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులకు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య పదోన్నతులు కల్పించినట్లు టిఎన్‌జిఓ విద్యాశాఖ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు నాంపల్లిలోని టిఎన్‌జిఓ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్ర సంఘంఅధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ భారీ గజమాలతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విభాగంలో పదోన్నతులు పొందడంతోపాటు తమ భాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని పదోన్నతులు పొందిన విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాస్కర్,ఉపాధ్యక్షులు రుగేష్, ఫెర్రస్‌అహ్మద్,రవి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి...

రాష్ట్ర ఆర్‌టిసి మంత్రి పొన్నంప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందచేస్తున్న తెలంగాణ ఉద్యమ కారులు డిటైర్డ్ న్యాయమూర్తి గోపాల్‌సింగ్ తదితరులు

బేగంబజార్,జూన్ 18ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ సాధన కోసం 1969 ఉద్యమ నాటి నుంచి 2014వరకు ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఉద్యమం చేసినట్లు రిటైర్డ్ న్యాయమూర్తి గోపాల్‌సింగ్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నంప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి 2001 నాటి ఉద్యమ కారుడు ఆర్.శంకర్‌లాల్‌యాదవ్‌తో కలిసి ప్రత్యేక తెలంగాన రాష్ట్ర సాధన ఉద్యమంలో తమ భాగ్య స్వామానికి సంబంధించిన వినతిపత్రాన్ని అందచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తమ కృషిని గుర్తించాలని వారు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. వారి కృషిని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా గుర్తించడం జరుగుతదని మంత్రి హామి ఇచ్చినట్లు తెలిపారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

చిక్కడపల్లి , జూన్ 18 ప్రభాతవార్త : జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ స్మారక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఉచితంగా నోటుపుస్తకాలు , పలకల పంపిణీ కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ చైర్‌పర్సన్ కోడూరి శ్రీదేవి, స్మారక సంస్థ చైర్‌పర్సన్ కోడూరి శ్యామలరావు ఆధ్వర్యంలో అధ్యక్షతన విద్యానగర్‌లోని ఎస్.ఐ.ఎస్ స్కూల్, రాంనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల , అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్, టీపీసీసీ కార్యదర్శి జి.ఎన్. కేశవ్, బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రొయ్యూరు శేషసాయి, బిఆర్‌ఎస్ నాయకులు మేడి సత్యనారాయణ హాజరైనారు. ఈ కార్యక్రమంలో స్మారక సంస్థ ప్రధానకార్యదర్శి బంగారు ప్రశాంత్ కుమార్, కార్యదర్శి ఎస్. సుధాకర్ రెడ్డి, విజయ కుమార్ యాదవ్, శ్రీ కరణం సురేష్, కిరణ్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత

చిక్కడపల్లి జూన్ 18 (ప్రభాతవార్త) : మాజీ హోమ్ మంత్రి నాయిని నర్సింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పేద విద్యార్థిని విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సాయి స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న సాక్షి ని అనే పేద విద్యార్థినికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ అందజేశారు. జీహెచ్‌ఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్థానిక బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సిరిగిరి శ్యామ్ తెలిపారు. పేద విద్యార్థుల చదువుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. సుమారు 6 వేల రూపాయల విలువైన పుస్తకాలను విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాకం సత్యనారాయణ, వెంకటేష్, రాజేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో పాట అత్యంత శక్తివంతమైంది : ఎమ్మెల్సీ కోదండరాం

చిక్కడపల్లి జూన్ 18 (ప్రభాతవార్త) : తెలంగాణ ఉద్యమంలో పాట అత్యంత శక్తివంతమైన సాధనంగా పనిచేసిందని తెలంగాణ జనసమితి అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో సంగీత నాట్య కళా వేదిక, గానసభ ఆనందలహరి, హైదరాబాద్ మెజీషియన్స్, భవిరి ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న మ్యాజిక్, మిమిక్రి, మైమ్స్ కళా ప్రక్రియల సప్తాహంలో భాగంగా జరిగిన సభకు ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై ప్రఖ్యాత మైమ్ కళాకారుడు కళాధర్ దంపతులను ఘనంగా సత్కరించి మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తిని చాటిన పాటతో పాటు రాష్ట్రంలో ఎన్నో అద్భుతమైన కళారూపాలు ఉన్నాయని, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం పలు కళల సమాహారమని, కళాకారులకు గానసభ, రవీంద్ర భారతి వంటి వేదికలతో పాటు మరింత ప్రోత్సాహం, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ సినీ నటుడు జెన్నీ మాట్లాడుతూ మైమ్ అనేది భాషతో సంబంధం లేని అద్భుత కళ అని, అయితే నేటి తరం ఈ కళను నేర్చుకోవడంలో ఆసక్తి చూపకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. సత్కార గ్రహీత కళాధర్ మాట్లాడుతూ మైమ్ కళ ద్వారా తాను ప్రపంచంలోని అనేక దేశాల్లో ప్రదర్శనలు ఇచ్చి గుర్తింపు పొందానని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లం రమేష్ స్వాగతం పలికగా . వ్యక్తిత్వ వికాస నిపుణుడు జి.వి.ఎన్.రాజు, బాల సాహిత్య రచయిత చొక్కాపు రమణ, నటుడు లోహిత్ కుమార్, ప్రముఖ ఇంద్రజాల కళాకారుడు హరిబాబు, తెలంగాణ జనసమితి నగర అధ్యక్షుడు ఎం.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. రామడుగు వసంత్, భవిరి శివ నిర్వహణలో రాజా, రమ్యశ్రీ ప్రదర్శించిన మ్యాజిక్, రాజు, నాగేందర్ నాయక్‌ల మిమిక్రీ అలరించాయి.

ప్రఖ్యాత మైమ్ కళాకారుడు కళాధర్ దంపతులను సత్కరిస్తున్న తెలంగాణ జనసమితి అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

ప్రజల సమస్యల పట్ల వేగంగా స్పందించాలి

-జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ

నార్సింగి, జూన్ 18 ప్రభాతవార్త : ప్రజల సమస్యల పట్ల అన్ని శాఖల అధికారులు వేగంగా స్పందించాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ పేర్కొన్నారు. గురువారం నార్సింగి సర్కిల్ పరిధిలో డిసి లక్ష్మారెడ్డితో కలిసి జడ్‌సి విస్తృతంగా పర్యటించారు. సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను, వరద నీరు నిలువ ఉండే ప్రాంతాలు, పారిశుద్యం వంటి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం జడ్‌సి అమిత్ నారాయణ మాట్లాడుతూ వర్షాల కారణంగా వచ్చే వరదల వలన ప్రజలు ఇబ్బందులు పడకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. వరద నీరు దిగువ ప్రాంతాలలోకి వెళ్లేంత వరకు సిబ్బంది రోడ్లపైనే ఉండాలని, మ్యాన్‌హోళ్లు తెరిస్తే అక్కడ తప్పకుండా ఒకరు ఉండి వాహనదారులు, ప్రజలను పక్క నుంచి పంపించాలని సూచించారు. వరదల తరువాత ఏర్పడే అపరిశుభ్రతను వెంటనే తొలగించాలని, సులువుగా వరద నీరు దిగువ ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. వరదలు వచ్చినప్పుడు ట్రాఫిక్ సమస్య ఏర్పడితే ఆయా విభాగం అధికారులు వెంటనే క్లియర్ చేయాలని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు ఎంత వరకు వచ్చాయి? ఎప్పటి వరకు పూర్తవుతాయి? అని సంబంధిత అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఇ శివసాయి, ఏఈ సంతోష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నిజాంపేట్, జూన్ 16, ప్రభాతవార్త

చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణ పనుల కారణంగా నేడు బాచుపల్లి విద్యుత్ విభాగం పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు టీజీఎస్‌పీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎ. శశిధర్ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 11 కేవీ మల్లంపేట్ ఫీడర్ పరిధిలోని బ్లాక్ డైమండ్ కాలనీ, కేఆర్‌సీఆర్ హరితవనం కాలనీ, రెయిన్‌బో కాలనీ, ఎస్‌ఆర్‌ఆర్ ప్రైడ్, ప్రణీత్ ప్రణవ విల్లాస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11 కేవీ జీపీఆర్ ఫీడర్ పరిధిలోని కనకదుర్గ కాలనీ, ఐడీపీఎల్, జీపీఆర్ లేఅవుట్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ సంబంధిత పనులను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

నిజాంపేట్ పరిధిలో

నేడు నిజాంపేట్ విద్యుత్ విభాగం పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు నిజాంపేట్ ఏఈ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 11 కేవీ కేటీఆర్ ఫీడర్ పరిధిలోని కేటీఆర్ కాలనీ, బాలాజీ హిల్స్, వినాయక్ నగర్, తిరుమల నగర్ పార్క్ ప్రాంతం, మేధా స్కూల్ పరిసరాలు, గాయత్రి గార్డెన్ విల్లాస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడనుంది. అదేవిధంగా మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11 కేవీ కేఎన్‌ఆర్ ఫీడర్ పరిధిలోని కేఎన్‌ఆర్ కాలనీ, న్యూ శ్రీనివాస కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేతకు సంబంధించిన విషయాన్ని ప్రజలు గమనించి తమ అవసరాలకు అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖ సూచించింది.

మైలార్‌దేవ్‌పల్లి,జూన్ 18 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 19వ తేదీ శుక్రవారం ఉదయం 9గంటలు నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు హైదర్‌గూడ, ఈశ్వర్ ధియేటర్, హైదర్‌గూడ గ్రామం, గాంధీ విగ్రహంప్రాంతాలలో, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటలు వరకు వాసే దేవి నగర్, గోల్డెన్ ప్యాలెస్, వీకర్ సెక్షన్ కాలనీ, ఖాజా నగర్, రాంబాగ్, తుజస్వీనగర్ బస్తీలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు మీరాలం ఏడిఈ వెంకటేష్ గౌడ్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలను మూసివేయరాదు

పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలి

సమావేశంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూసివేయరాదని నినాదాలు చేస్తున్న వేదిక ప్రతినిధులు

సైఫాబాద్, జూన్ 18 ప్రభాతవార్త: రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేద విద్యార్థులు ప్రాథమిక విద్యను అభ్యసించే పాఠశాలలను మూసివేసే ఆలోచనలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక డిమాండ్ చేసింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వేదిక రాష్ట్ర కన్వీనర్ జి.వేణుగోపాల్, కార్యదర్శి సి.హెచ్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని వేలాది పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని, బోధనా సిబ్బంది కొరతను నివారించాలని, నాణ్యమైన విద్యను అందించాలని, అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రభుత్వం స్పష్టమైన హామీని ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో జనాభా ప్రాతిపదికన అన్ని డివిజన్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయాలని, విద్యా రంగానికి బడ్జెట్‌లో 20 శాతం నిధులను కేటాయించాలని వారు కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు తెలంగాణ విద్య కమిషన్ చేసిన సిఫార్సులకు ప్రత్యేకంగా చట్టం తీసుకురావాలని, సిఫార్సులు అమలుకు తక్షణమే చర్యలు చేపట్టాలని, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం సమగ్రమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వేదిక ప్రతినిధులు వెంకటేష్, బాలయ్య, రమాదేవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

22 నుండి శ్రీవేంకటేశ్వరస్వామి సప్తదశ బ్రహ్మోత్సవాలు

నాంపల్లి, జూన్ 18 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న అతిపురాతన శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటవేశ్వరస్వామి వార్ల దేవాలయంలో జేష్టమాసాన్ని పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం ఘనంగా నిర్వహించే శ్రీ వేంకటేశ్వరస్వామి వారి సప్తదశ వార్షిక అధ్యయన బ్రహోత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఈమేరకు ఈ నెల 22 సోమవారం నుండి 27 శనివారం వరకు వైభవోపేతంగా జరిగే విశేష కైంకర్యములను ఆయన వివరించారు. అధిక సంఖ్యలో భక్తులు బ్రహోత్సవాలలో శ్రీస్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మనవి చేశారు.

'చలో సచివాలయం ముట్టడి ... జర్నలిస్టులు అరెస్టు

సైఫాబాద్, జూన్ 18 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష వైఖరికి నిరసనగా తమ డిమాండ్ల సాధన కోసం గురువారం 'చలో హైదరాబాద్' పేరిట గన్‌పార్కు నుంచి సచివాలయం ముట్టడికి ప్రయత్నించిన జర్నలిస్టులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి వచ్చిన జర్నలిస్టులు తొలుత గన్‌పార్కులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలంగాణ అమర వీరుల స్థూపానికి నివాళులు అర్పించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 12 యేళ్ళుగా జర్నలిస్టుల సమస్యలను పాలకులు పరిష్కారించకుండా వివక్ష చూపుతున్నారని విమర్శించారు. తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన జర్నలిస్టులను పాలకులు చిన్న చూపు చూడటం దుర్మార్గమన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకుడు బండి విజయ్‌కుమార్, యాదగిరి, తన్నీరు శ్రీనివాస్, చిర్రా శ్రీనివాస్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కెపిహెచ్‌బి కాలనీలో ఏటీఎం దొంగల అరెస్ట్...

కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 18, ప్రభాతవార్త : ఏటీఎం కేంద్రాలకు వచ్చే కస్టమర్ల దృష్టి మరచి మోసపూరితంగా నగదును అపహరిస్తున్న ముఠాను కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వడ్డే కాటమయ్య (25) పల్లపు శ్రీనివాస్‌లు గతంలో పలు దొంగతనాల కేసులో అరెస్టయి సంగారెడ్డి జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. అయితే సంగారెడ్డి జైల్లో శిక్ష అనుభవిస్తున్న సమయంలో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడి జల్సాలకు అలవాటు పడ్డ వీరు జైలు నుండి బయటికి వచ్చాక పగడ్బందీగా ఏటీఎం సెంటర్ల వద్ద కస్టమర్లను మోసం చేయడానికి తెర లేపారు. ఇద్దరు పథకం వేసుకొని వడ్డే కాటమయ్య ఏటీఎం సెంటర్‌కు బయట కాపలా కాయగా పల్లపు శ్రీనివాస్ ఏటీఎం నుండి క్యాష్ వచ్చే భాగంలో ప్లాస్టిక్ సీట్‌ను అమర్చేవాడు. కస్టమర్లు డబ్బును డ్రా చేసినప్పుడు ఖాతా నుండి కొంత మెరకే డబ్బు డ్రా అవ్వగా ప్లాస్టిక్ సీట్ కారణంగా కొంత డబ్బు బయటకు వచ్చేది కాదు. దీంతో ఏటీఎం లోపమని కస్టమర్లు వెళ్లిపోగానే ఇద్దరు నిందితులు ఏటీఎం సెంటర్లోకి ప్రవేశించి ప్లాస్టిక్ సీట్ తీయడంతో నగదు బయటికి వచ్చేది. దీంతో డబ్బులు తీసుకొని పరారయ్యేవారు. ఈ నేపథ్యంలో ఈ నెల 7వ తేదీన కెపిహెచ్‌బి కాలనీ 9వ ఫేస్ వద్దగల యూనియన్ బ్యాంకు ఎటిఎం సెంటర్లో ఓ వ్యక్తి 5000 రూపాయలు డ్రా చేయగా డబ్బులు చేతికి రాలేదు. దీంతో బాధితుడు బ్యాంక్ అధికారులకు ఫిర్యాదు చేయగా సిసిటీవీ ఆధారంగా డబ్బు డ్రా చేస్తున్న వ్యక్తులను గుర్తించి వెంటనే కెపిహెచ్‌బి కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే ఇద్దరు నిందితులను గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అనుమానం కలిగిన వెంటనే బ్యాంకు అధికారులకుగాని పోలీసులకుగాని ఫిర్యాదు చేయాలని వారు పేర్కొన్నారు.

25న గిరిజన ప్రజా ప్రతినిధుల 'ఇందిరమ్మ ఆశ్వీరాద బస్సు యాత్ర'

-సెప్టెంబరు 18న ఎల్‌బి స్టేడియంలో 'ఎస్టీ రిజర్వేషన్ స్వర్ణోత్సవ వేడుకలు'

-అతిథిగా హాజరుకానున్న ప్రియాంకగాంధీ

సైఫాబాద్, జూన్ 18 ప్రభాతవార్త: 1976లో ఇందిరాగాంధీ తెలంగాణ లంబాడీ, ఎరుకల, యానాది తెగలకు ఎస్టీ రిజర్వేషన్‌లు కల్పించి అర్థశతాబ్దం పూర్తియిన సందర్భంగా ఈ నెల 25వ తేదీ నుంచి కాంగ్రెస్ గిరిజన ప్రజా ప్రతినిధుల 50 రోజుల 'ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర' ప్రారంభమవుతుందని ఆదివాసి కాంగ్రెస్ తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తెలిపింది. ఈ మేరకు గురువారం ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఇందుకు సంబంధించిన సన్నాహక కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సభావత్ రాములు నాయక్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ లంబాడీ, ఎరుకల, యానాది తెగలకు రిజర్వేషన్‌లు కల్పించడం వల్లనే ఆనాటి నుంచి నేటి వరకు అనేక రంగాలలో అభివృద్ధి చెందాయని వివరించారు. ఈ యాత్రను విజయవంతం చేయాలని లంబాడీ, ఎరుకల, యానాది తెగలకు విజ్ఞప్తి చేశారు. యాత్ర తరువాత సెప్టెంబరు 18న చలో హైదరాబాద్ పేరిట ఎల్ బి స్టేడియంలో 'రిజర్వేషన్ స్వర్ణోత్సవ వేడుకలు' భారీ బహిరంగ సభ జరుగుతుందని, ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, ఎంపి ప్రియాంకగాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, అలాగే సిఎం రేవంత్‌రెడ్డితోపాటు ఎఐసిసి, టిపిసిసి నేతలు, రాష్ట్ర మంత్రులు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన ఎస్టీ జాతికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎస్.రవీంద్రనాయక్, శంకర్‌నాయక్, రవీందర్ నాయక్, రాజేష్‌నాయక్, వెంకట్ చౌహాన్, వినయ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ గడే సాయికృష్ణ అదృశ్యం, మరణంపై సిబిఐచే విచారణ జరిపించాలి

సైఫాబాద్, జూన్ 18 ప్రభాతవార్త: విజయవాడకు చెందిన గడే సాయికృష్ణ అదృశ్యం, అనుమానస్పద కస్టడి, మరణం కేసుపై తక్షణమే సిబిఐచే విచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ అదనపు పరిశ్రమల సంచాలకులు, మాదిగ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఛైర్మన్ ఎ.వి.పటేల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ప్రధాన మంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రి, ఎపి రాష్ట్ర సిఎం, సిబిఐ డైరెక్టర్, రాష్ట్ర గవర్నర్, జాతీయ మానవ హక్కుల కమిషన్, ఇతర అధికారులకు సమగ్రంగా వినతి పత్రాలను పంపడం జరిగిందని తెలిపారు. సాయికృష్ణ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలకు గురి చేసిందని, బాధితుని తల్లి దాఖలు చేసిన హెబియస్ కార్పస్ ఫిటిషన్ నేపథ్యంలో ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందన్నారు. సాయికృష్ణను పోలీస్ కస్టడిలోకి తీసుకున్న తరువాత అదృశ్యమైనట్లు వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర, నిష్పక్ష, పారదర్శక దర్యాప్తు అవసరమని కోర్టు పేర్కొందని ఆయన తెలిపారు. ఈ కేసును వెంటనే సిబిఐకి బదిలీ చేయాలని, సిసిటివి ఫుటేజీ, కాల్ డేటా రికార్డులు, స్టేషన్ డైరీలు, కస్టడీ రికార్డులు, ఇతర ఎలక్ట్రానిక్ ఆధారాలను భద్రపరచాలని, ఈ కేసుకు సంబంధించి సిఐ, డిఎస్పీ, డిసిపి, విజయవాడ పోలీస్ కమీషనర్‌తో సహా సంబంధిత అధికారులను విచారణ పూర్తి అయ్యేంతవరకు నాన్-సెన్సిటివ్ పోస్టులకు బదిలీ చేయాలని, బాధిత కుటుంబ సభ్యులు, సాక్షులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయం జరగడమే కాకుండా న్యాయం జరిగినట్లు ప్రజలకు కన్పించాల్సిన అవసరం ఉందని, ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించాలంటే స్వతంత్ర సిబిఐచే దర్యాప్తు చేయించడం సరైన మార్గమన్నారు. ఈ కేసులో నిజా నిజాలు వెలుగులోకి వచ్చి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేంతవరకు పోరాటం కొనసాగిస్తామని ఎ.వి.పటేల్ స్పష్టం చేశారు.

బాగ్‌అంబర్‌పేటలో శంకు

రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే తలసాని

రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని.

బేగంపేట జూన్ 18,ప్రభాతవార్త

శ్రీరేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం రాంగోపాల్‌పేట డివిజన్ లోని టుబాకో బజార్ లో నూతనంగా నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం ప్రారంభం, విగ్రహ ప్రతిష్ట పూజలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరయ్యారు. అమ్మ వారికి పూజలు నిర్వమించిన అనంతరం ఎమ్మెల్యేను నిర్వహకులు ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి మల్లిఖార్జున్ గౌడ్, ఆకుల హరికృష్ణ, నాయకులు కిషోర్, సతీష్, గందె నాగులు, రాంమోహన్ యాదవ్, కొండా మహేష్ యాదవ్, కోటేశ్వర్‌గౌడ్, సంజయ్ తదితరులు ఉన్నారు.

శ్రీబంగారు మైసమ్మ ఎల్లమ్మ ఆలయంలో ...

సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రి ఎదురుగా పునర్నించిన శ్రీబంగారు మైసమ్మ, ఎల్లమ్మ ఆలయం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ట పూజలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరయ్యారు. అమ్మ వార్లను దర్శించుకున్న అనంతరం నిర్వహకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట బేగంపేట మాజీ కార్పోరేటర్ టి. మహేశ్వరి శ్రీహరి, నాయకులు టి. శ్రీహరి, నరేందర్, శేఖర్, ఆకులహరి, తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ గృహాలపై ఎమ్మెల్యే దానం సమీక్ష

జూబ్లీహిల్స్, జూన్ 18, ప్రభాతవార్తః

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం పురోగతిపై మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గురువారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశోక్ చక్రవర్తి, డిప్యూటీ కమిషనర్ శంకర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో గుర్తించిన ప్రభుత్వ భూములు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, అర్హులైన లబ్దిదారుల ఎంపిక తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ, అర్హులైన నిరుపేద లబ్ధిదారుల కుటుంబాలను పారదర్శకంగా గుర్తించి, ప్రభుత్వ పథకం ప్రయోజనాలు వారికే అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పథకం అమలులో ఎలాంటి లోపాలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేయాలని సూచించారు. తద్వారా పేదల కలలను త్వరగా నిజం చేసే అవకాశం దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి నర్సింగ్‌రావు, డివిజన్ అధ్యక్షుడు రాములు చౌహాన్, మాజీ కార్పొరేటర్లు వనం సంగీత శ్రీనివాస్, మహాలక్ష్మి రామన్ గౌడ్, ఫిల్మ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు కాటూరి రమేష్, వనం శ్రీనివాస్‌యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

రూ.303 కోట్లతో నవ కంటోన్మెంట్ అభివృద్ధి : ఎమ్మెల్యే శ్రీగణేష్

సీతారామ్‌పూర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,జూన్ 18 ప్రభాతవార్త: నవకంటోన్మెంట్‌గా మార్చేందుకు రూ.303 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. గురువారం 6వ వార్డులోని సీతారామ్‌పూర్, మర్రి రాఘవరెడ్డి కాలనీ, హర్షవర్ధన్, కాలనీ, 3వ వార్డు అన్నా నగర్, 3వ రసూల్‌పుర పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో పాటు కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్, ఎచ్.ఎం.డబ్ల్యు.ఎస్, కంటోన్మెంట్ బోర్డు ఇంజనీర్లతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం నవకంటోన్మెంట్ నిర్మాణ దిశగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నాలాలు, డ్రైనేజీ పునరుద్ధరన శాశ్వత మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదికారులు శ్రీనివాస్‌లు, రవి, బోర్డు ఇంజనీర్లు ఉమా శంకర్, దినేశ్, కంటోన్మెంట్ బోర్డుమాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలి : ఎమ్మార్పీఎస్

ఎంపీ ఈటెలకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

కంటోన్మెంట్,జూన్ 18 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి మార్కెట్ సమీపంలో ఉన్న వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే 8 ఎకరాల ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందని, ఆ స్థలాన్ని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని కంటోన్మెంట్ ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని కోరుతూ కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుకు శ్రీ కిషన్ మాదిగ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత ఇటుక గోపీ మాదిగలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యానికి చేయూత : తలసాని సాయికిరణ్ యాదవ్

అడ్డగుట్ట,జూన్18 ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందులతో తన కుమా రుడికి మెరుగైన వైద్యం చేయించుకోలేక పోతున్నామని బేగంపేట మాతాజీ నగర్‌కు చెందిన శంకుతల కుమారుడు రామ్‌చరణ్ 14, అనే వ్యక్తికి 2021లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలికి తీవ్రగా యమైంది. మెరుగైన వైద్యం చేయించుకునేందుకు అర్థిక ఇబ్బందు లతో సతమతం అవుతున్న శకుంతల సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్‌ను సంప్రదించింది. వెంటనే ఆయన వైద్య పరీక్షల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

నిరుద్యోగులపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయం : డా. ప్రసన్న హరికృష్ణ

హైదరాబాద్, జూన్ 18,ప్రభాతవార్త: నిరుద్యోగుల పై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని, కాంగ్రెస్ మెనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ప్రభుత్వ ఉద్యోగ ఖాలీలను వెంటనే భర్తీ చేయాలని నిరుద్యోగ సేన గౌరవాధ్యక్షులు కంటెస్టెడ్ ఎమ్మెల్సీ, డా. ప్రసన్న హరికృష్ణ డిమాండ్ చేశారు. గురువారం నిరుద్యోగ సేన అధ్వర్యంలో సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఎస్ ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు 19,000 పోస్టులతో వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగుల పై పెట్టిన కేసులను ఉపశమహరించు కోవాలని డిమాండ్ చేస్తూ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీల పై ప్రభుత్వానికి, అధికారులకు స్పష్టత లేదని, పారదర్శకత లేకుండా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు. ఖాలీల పై ముఖ్యమంత్రి ఒక మాట, అధికారులు మరోక మాట చెపుతూ నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తమ మెనిఫెస్టోలో ఎడాదికి రెండు లక్షల ఉద్యోగాల కల్పణ చేస్తామని మాట ఇవ్వగా దాని ప్రకారంమే నేటికి 5.50 లక్షల ఉద్యోగాలను భర్తి చేయాల్సి ఉందని గుర్తు చేశారు. యూత్ డిక్లరేషన్, నిరుద్యోగ బృతి వంటి అంశాలను పక్కదారి పట్టించి వాటి అమలును విస్మరించిందని ఎద్దేవా చేశారు. నగరంలో నిరుద్యోగులు రూ. 5 బోజనం చేస్తు అర్థాకలితో పోటీ పరిక్షలు రాస్తు ఉద్యోగ వేటలో

నిరుద్యోగులతో కలిసి అభివాదం చేస్తున్న ప్రసన్న హరికృష్ణ తదితరులు

ఉండగా పోలీసులు వారిని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే కళంకమన్నారు. ప్రభుత్వానికి టీజీ పీఎస్సీకి మద్య సమన్వయం లేదని, టీజీపీఎస్సీని క్రమబద్ధీకరించుకునే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. టీజీ పీఎస్ఈని ప్రక్షాళన చేస్తామని, సెలబస్ మార్చేందుకు కమిటీని వేస్తే కమిటీ చైర్మెన్ నియమిస్తే ఆయనకే కమిటీ చైర్మెన్ పదవి పై స్పష్టల లేకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వంలో పారదర్శకత లేదనటానికి ఇదే నిదర్శనమన్నారు. ప్రభుత్వం బాధ్యత రహితంగా ప్రవర్తించకుండా నిరుద్యోగుల సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేయాలని, లేని పక్షంలో గతంలో నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలలో వచ్చిన ఉద్యమాలే తెలంగాణలో పునరావృతం అవుతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో జర్నలిస్ట్ విఠల్, నిరుద్యోగులు శ్రీలత, విజయ్, శ్రీనివాస్, లక్ష్మన్, ఎం డీ. ఖాజామొయినోద్దీన్, దేవిదాస్ పాల్గొన్నారు.

ప్రాతఃస్మరణీయులు తిరుపతి వేంకటకవులు : డా. కె.వి.రమణాచారి

నాంపల్లి, జూన్ 18 ప్రభాతవార్త : తిరుపతి వేంకటకవులు ప్రాతఃస్మరణీయులని, పద్యాలను సామాన్యులకు దగ్గరగా తీసుకువచ్చారని, నేనూ పద్యసాహిత్యం ఆకర్షింపబడి తన 57వయేట పద్యకవిత్వంపై పిహెచ్‌డి చేయడానికి కూడా వీరే కారణమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. తిరుపతి వేంకటకవుల సాహిత్యపీఠం ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ డా. టి.గౌరీశంకర్ సభాధ్యక్షతన జరిగిన పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు డా. సాగి కమలాకరశర్మ, సాహిత్య పీఠం కార్యదర్శి డా. పోతుకూచి ఉమాభట్టేశ్వరశర్మ, సంస్థ సంయుక్త కార్యదర్శి డా. కొమ్మూరి ప్రసాద్ తదితరులతో కలిసి ప్రాచార్య శలాక రఘునాథశర్మను ఘనంగా సత్కరించి ఆచార్య సుధాకర బిరుదు;

ఆచార్య సుధాకర బిరుదుతో ప్రాచార్య శలాక రఘునాథశర్మను సత్కరిస్తున్న రమణాచారి, గౌరీశంకర్, కమలాకరశర్మ, ప్రసాద్ తదితర అతిథులు

గురుసహస్రావధాని డా. కడిమిళ్ళ వరప్రసాద్‌ను ఘనంగా సత్కరించి అవధాన సుధాకర బిరుదు ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రదానోత్సవం సాహితీమూర్తులకు, ప్రియులకు ఒక పండుగే అన్నారు. ఇలాంటి మహోన్నత కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన తిరుపతి వేంకటకవుల సాహిత్యపీఠం, బాధ్యులకు అభినందనలు తెలిపారు. సభకుముందు జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో కళాకారిణుల కూచిపూడి నృత్యప్రదర్శన సభికులను తన్మయుల్ని చేసింది.

నేడు బంగారు మైసమ్మ వార్షికోత్సవం

చాంద్రాయణగుట్ట, జూన్ 18, ప్రభాతవార్త : పాతబస్తీ చాంద్రాయణగుట్ట చౌరస్తాలోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం 25వ వార్షిక మహోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైయ్యింది. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలు, పూల మాలలతో అలంకరించారు. ఈనెల 19వ తేదీ శుక్రవారం ఆలయ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆ ఆలయ అధ్యక్షులు ఎన్.నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి నేతి పరమానందప్ప వెల్లడించారు. ఉదయం 6గంటలకు అమ్మవారికి పంచామృతాభిషేకం, 10.05 గంటలకు నాగ ప్రతిష్ఠాపన, 11.30 గంటలకు దుర్గా సహిత సర్పసూక్త హోమం, పూర్ణాహుతి, మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నైవేద్యం, హారతి, అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని కోరారు.

అంబర్‌పేటలో కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న వివేక్, కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జూన్ 18 ప్రభాతవార్త

అంబర్‌పేటలో గురువారం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణి జరిగింది. 298 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహదారు వి.హనుమంతరావు, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఈ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేష్, వి.హనుమంతరావులు మాట్లాడుతూ ఈ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వివాహ ఖర్చుల భారం తగ్గి, ఎంతో ఆర్థిక భరోసా కలుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి చెక్కులు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోతె రోహిత్, దిడ్డి రాంబాబు, పులి జగన్, గరిగంటి రమేష్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సర్‌పై అవగాహన కార్యక్రమాలు

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాగంటి సునీతగోపీనాథ్.

జూబ్లీహిల్స్, జూన్ 18, ప్రభాతవార్తః

'సర్'పై ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పనిచేయాలని పలువురు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలకు సూచించారు. యూసుఫ్‌గూడలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యాలయంలో నియోజకవర్గ ఇంఛార్జి మాగంటి సునీతగోపీనాథ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ముఖ్యనాయకులతో బీఎల్ఏ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. బూత్‌స్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. సమావేశంలో నాయకులు సంతోష్ ముదిరాజ్, కృష్ణమోహన్, అప్పు, రమేష్, మధుసూదన్, ఎల్లేష్, అమ్మాజీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఇక సాగర్‌సొసైటీలోని ఖైరతాబాద్ నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.14.21 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

భివృద్ధి పనులకు శిలాఫలకం వేస్తున్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ

చాంద్రాయణగుట్ట, జూన్ 18, ప్రభాతవార్త : రాష్ట్ర శాసనసభలో మజ్లిస్ ఫ్లోర్ లీడర్, చాంద్రాయణగుట్ట శాసనసభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గురువారం రియాసత్‌నగర్ డివిజన్లోని భారతరత్న నగర్, రక్షాపురం ఈస్ట్, రక్షాపురం వెస్ట్, రాజనర్సింహానగర్, రాజీవ్‌నగర్, జమాల్‌కాలనీ, మొహిన్‌బాగ్, హబీబ్‌నగర్, ఇమాన్‌అలీబాగ్, అక్బర్‌ఓవైసీనగర్, ఇందిరానగర్, దర్గాబందేషా, దర్గాబర్వాన్‌షా, రాజయ్యతోట తదితర బస్తీలలో పాదయాత్ర జరిపి ఆయా బస్తీ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. స్థానిక దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆ డివిజన్ మాజీ కార్పొరేటర్ సలీం బేగ్‌తో కలిసి సుమారు రూ.14.21 కోట్ల విలువ చేసే సీసీరోడ్లు, మంచినీటి పైప్‌లైన్ల అభివృద్ధి పనులకు శిలాఫలకం వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి మజ్లిస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. బస్తీలలో మౌళిక వసతుల కల్పనకు ప్రజా ప్రతినిధులు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పహద్ అబ్దాత్, అబ్దుల్ వాహబ్, అబ్దుర్ రహ్మాన్, మజ్లిస్ పార్టీ నేతలు హఫీజ్ పటేల్, నయీం బేగ్, హఫీజ్ ముజఫర్, అన్వర్‌సేట్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వందేమాతరం గీతం 150 ఏళ్ల వేడుకలు

చిక్కడపల్లి జూన్ 18 (ప్రభాతవార్త) జాతీయ సంగీత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ సంగీత దినోత్సవం సందర్భంగా వందేమాతరం గీతం 150 ఏళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించబోతున్నట్లు జాతీయ సంగీత కళాకారుల సంఘం జాతీయ అధ్యక్షు లు ఎల్.వి చెన్నారావు వివరించారు. గురువారం ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. 20న చిక్కడపల్లి త్యాగ రాజ గాన సభలో జరిగే కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు హర్యాన పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, సంస్కార భారతి గ్రేటర్ అధ్యక్షుడు శ్రీనివాస్ భోగి రెడ్డి , సీని యర్ బీజేపీ నేత, బ్యాంకింగ్ రంగ నిపుణుడు సుధాకర్ గందె తదితరులు పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి కళాపోషకులు, కళాభిమానులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

ఆరేళ్ల క్రితం ఆటో చోరీ..పోలీసు తనిఖీల్లో పట్టివేత

చోరికి గురై పట్టుబడిన ఆటో ఇదే, చిత్రంలో ఎస్సై మనోహర్ ఉన్నారు.

జూబ్లీహిల్స్, జూన్ 18, ప్రభాతవార్తః

ఆరేళ్ల క్రితం చోరికి గురైన ఒక ఆటో బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ఒక సాధారణ తనిఖీల్లో పట్టుబడింది. బంజారాహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కోరని సునీల్ కథనం ప్రకారం.. బంజారాహిల్స్ ట్రాఫిక్ ఎస్సై మనోహర్ తన సిబ్బందితో కలిసి యూసుఫ్‌గూడ పరిసర ప్రాంతాల్లో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. యూసుఫ్‌గూడలోని వోరా టవర్స్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా టీఎస్34టి7071 నంబర్ గల ఆటోను ఆపి పత్రాలను పరిశీలించారు. తనిఖీల్లో ఆ వాహనం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన ఆటోగా గుర్తించారు. వెంటనే మియాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించగా కేసు ప్రస్తుతం అన్‌డిటెక్టెడ్ దశలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు మియాపూర్ పోలీసులకు ఆటోను అప్పగించారు. ఆటో నడుపుతున్న వ్యక్తిని వి. శ్రీనివాసులు(48)గా గుర్తించారు. చోరీ కేసుతో ఆయనకు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో మియాపూర్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నగరంలో నిర్వహిస్తున్న సాధారణ వాహన తనిఖీలు చోరీకి గురైన వాహనాలను గుర్తించడంతో పాటు నేరాల నియంత్రణకు దోహదపడుతున్నాయని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సునీల్ తెలిపారు.

IN THE COURT OF HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT :: HYDERABAD.
IA No. 1826 OF 2025
IN
SAIR No. 822 OF 2025
Between:-
Mr. Thouta Rama Rao,
.....Applicant
AND
1.AP Mahesh Co-op Bank Ltd. Rep by its Authorized officer and others,
.....Respondents
To: Respondent No. 4
4. Mr. G. Swayam Prakash, S/o G. Ambaiah, Aged about 52 years, Occ : Business, R/o H. No. 16-2-836/D/8/1, Madhav Nagar, Saidabad Colony, Hyderabad.
It is informed to you, that my client above named applicant filed the above IA No.1826 of 2025 IN SAIR No. 822 of 2025 before the Hon'ble Debt's Recovery Tribunal - II, Hyderabad against you and the same was posted on 25.06.2026 and the Hon'ble Tribunal directed to serve the notice to you. This is for your information and notice for your appearance. If you do not appear on that day i.e., 25.06.2026 the matter will be decided on merits.
Hence this Notice
// BY ORDER OF THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL - II, HYDERABAD //
Sd/-
D. RAGHAVULU,
ADVOCATE
H.No. 2-19-55/1, Plot No. 107, Road No. 1, Street No. 8, Kalyanapuri, Uppal, Hyderabad 500013
Cell: 9247362430
Place : Hyderabad
Date : 13.06.2026

సైలెంట్ కిల్లర్‌గా కిడ్నీ క్యాన్సర్ : కలెక్టర్ ప్రియాంక అల

పేట్ బషీరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త

కిడ్నీ క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించి, ముందస్తు గుర్తింపుతో ప్రాణాలను కాపాడవచ్చని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అన్నారు. గురువారం అంతర్జాతీయ కిడ్నీ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కిమ్స్ హాస్పిటల్స్ కొంపల్లి రీనల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన వాక్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కిడ్నీ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న క్యాన్సర్లలో ఒకటిగా మారుతోందన్నారు. ధూమపానం, ఊబకాయం, అధిక రక్తపోటు, మధుమేహం, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులు, కుటుంబ చరిత్ర వంటి అంశాలు కిడ్నీ క్యాన్సర్‌కు ప్రధాన ప్రమాద కారకాలని తెలిపారు. ప్రమాద కారకాలు ఉన్నవారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కన్సల్టెంట్ సీనియర్ యూరాలజిస్ట్ డా. శేషు మోహన్ మాట్లాడుతూ ప్రారంభ దశలో కిడ్నీ క్యాన్సర్‌కు స్పష్టమైన లక్షణాలు కనిపించవని, అందువల్ల చాలా మంది ఆలస్యంగా గుర్తిస్తున్నారని తెలిపారు. మూత్రంలో రక్తం కనిపించడం, నడుము లేదా పక్క భాగంలో నొప్పి, పొత్తికడుపులో గడ్డ, ఆకస్మిక బరువు తగ్గడం, ఆకలి మందగించడం, నిరంతర అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను

అవగాహన వాక్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రియాంక అల

సంప్రదించాలని సూచించారు. కిమ్స్ హాస్పిటల్స్ కొంపల్లిలో అందుబాటులో ఉన్న లాపరోస్కోపిక్, రోబోటిక్ శస్త్రచికిత్సల ద్వారా క్యాన్సర్ ప్రభావిత భాగాన్ని తొలగించి ఆరోగ్యకరమైన కిడ్నీ భాగాన్ని కాపాడే అవకాశాలు పెరిగాయని వైద్యులు తెలిపారు. ధూమపానానికి దూరంగా ఉండటం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం, రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచడం, తగినంత నీరు తాగడం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలి కిడ్నీ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డా. అమిష్ జే వాని, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా. పాపయ్య నిర్మల్, వివిధ విభాగాల వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : మన్నెక్రిషాంక్

కంటోన్మెంట్,జూన్ 18 ప్రభాతవార్త: కంటోన్మెంట్ పరిధిలో అత్యంత ఖరీదైన వేల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమైయ్యాయని బిఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నెక్రిషాంక్ ఆరోపించారు. గురువారం బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూముల పరిరక్షణపై స్థానిక ఎమ్మెల్యే జవాబ్ చెప్పకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకు కేటీఆర్‌పై నిరాదారణ ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అదారాలు లేని ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. బోయిన్‌పల్లి మార్కెట్ పక్కన ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలం 1975 నుంచి రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ స్థలంగా రికార్డులు ఉన్నాయన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఆ భూమిలో 6 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు ఎమ్మెల్యే ప్రతిపాదించారని గు

వనస్థలిపురం ఫేస్1లో అభివృద్ధి పనులకు శ్రీకారం

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కాలనీ ప్రతినిధులు.

వనస్థలిపురం. జూన్.18.ప్రభాతవార్త.
వనస్థలిపురం ఫేస్1.కాలనీలో అభివృద్ధి పనులకు జి.ఎచ్.ఎం.సి. అధికారులు శ్రీకారం చుట్టారు.మన కాలనీ,మన గ్రంధాలయం,మన గుడి కార్యక్రమంలో భాగంగా కాలనీ ప్రతినిధుల అభ్యర్థన మేరకు అధికారులు గురువారం పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలనీలో చెత్తాచెదారం తొలగించారు.గ్రంథాలయ భవనాలకు రంగులు వేయడంతో పాటు ఆలయ అభివృద్ధి పనులు చేపట్టారు.ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ నిరంతరం కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు వెంకట మనిశేఖర్,గాండ్ల అంజయ్య,ఉప్పు వెంకటేష్,పురుషోత్తం, నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

: విద్యుత్ శాఖ డైరెక్టర్ నరసింహులు

సిబ్బందికి ట్రీ కటింగ్ పరికరాలను అందజేస్తున్న విద్యుత్ శాఖ డైరెక్టర్ నరసింహులు, చిత్రంలో మెట్రో జోన్ చీఫ్ ఇంజనీర్ బిక్షపతి, సౌత్ జోన్ ఎస్సీ శ్రీనివాస్, ఆస్మాన్ ఘాడ్ డివిజన్ విద్యుత్ శాఖ డిఇ విష్ణువర్ధన్ రెడ్డి, ఎడిఇ వినోద్ రెడ్డి తదితరులు

మలక్ పేట, జోన్ 17, ప్రభాతవార్త:
వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తామని విద్యుత్ శాఖ ఆపరేషన్స్ డైరెక్టర్ నరసింహులు పేర్కొన్నారు. ఆస్మాన్ ఘాడ్ విద్యుత్ శాఖ పరిధిలోని విద్యుత్ శాఖ సిబ్బందికి ట్రీ కటింగ్ పరికరాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలాన్ని పురస్కరించుకుని విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఆస్మాన్ ఘాడ్ డివిజన్ విద్యుత్ శాఖ డిఇ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆస్మాన్ ఘాడ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపడతున్నమని, వినియోగదారులకు ఉత్తమ సేవలను అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మెట్రో జోన్ చీఫ్ ఇంజనీర్ బిక్షపతి, సౌత్ జోన్ ఎస్సీ శ్రీనివాస్, ఏడిఇ వినోద్ రెడ్డి, ఎఇ ప్రసాద్ , జాహంఖీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే బలాల

ఆనందనగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల తదితరులు

మలక్ పేట, జూన్ 17, ప్రభాతవార్త:
ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. అక్బర్ బాగ్ డివిజన్ ఆనంద నగర్ లో వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే అహ్మద్ బలాల పర్యటించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ స్థానిక ప్రజలు పేర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మలక్ పేట నియోజకవర్గంలో ఇప్పటివరకు కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మినాజ్, నాయకులు నారాయణ రెడ్డి, నాగరాజ్ గౌడ్,సుమంత్ వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులు వేగవంతం చేయాలి : రాజ్యలక్ష్మి

నేరేడ్ మెట్, జూన్ 18,ప్రభాతవార్త :
వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో కాకతీయనగర్ డివిజన్ పరిధిలోని జేకే కాలనీలో కొనసాగుతున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పరిశీలించారు. తాను కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో కాలనీలో వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సుమారు రూ.1.34 కోట్ల నిధులను మంజూరు చేయించి డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.డ్రైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగం ఏఈ సత్యలక్ష్మితో ఫోన్‌లో మాట్లాడి సూచించారు. భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డిసిల్టింగ్ పనులను వేగవంతం చేసి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వర్షాకాలంలో ఎక్కడైనా సమ స్యలు తలెత్తిన వెంటనే ఇంజినీరింగ్ సిబ్బందిని లేదా వినాయకనగర్ మాజీ కార్పొరేటర్‌గా తనను సంప్రదించాలని ప్రజలను కోరారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాలనీలను నిరంతరం సందర్శిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని క్యానం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓం ప్రకాష్, సాయి సురేష్, గోపాల్ పాల్గొన్నారు.

మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా..

నేరేడ్ మెట్, జూన్ 18,ప్రభాతవార్త :
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం వరుణ్ మోటార్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో 27 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ ప్రతినిధులు నాగరాజు, ప్రదీప్, పరుశ రాములు పాల్గొన్నారు.కస్టమర్ కేర్, ట్రూవాల్యూ సేల్స్, ఆడిట్, అకౌంట్స్, సేల్స్ విభాగాలకు సంబంధించి నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో వంద మంది అభ్యర్థులు హాజరుకాగా, నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థం, విద్యార్హతల ఆధారంగా 27 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారికి ప్రొఫెసర్ బండి రాజు చేతుల మీదుగా ఆఫర్ లేఖలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ బండి రాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కళాశాల ప్రధాన లక్ష్యమని, ఇటువంటి కార్యక్రమాలు వారి భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ ఎస్. రాజేష్ కుమార్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు, అకడమిక్ కోఆర్డినేటర్ గుణాకర్, డాక్టర్ మల్లిక, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్, జూన్ 18,ప్రభాతవార్త
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తొర్రూర్ డివిజన్ ఇంజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యాదేవత శ్రీ సరస్వతి దేవి విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తెలంగాణ రెడ్డి సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు బొక్క భూపాల్ రెడ్డి తన 83వ జన్మదినాన్ని పురస్కరించుకుని స్వంత నిధులతో పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు సరస్వతి దేవి ఆశీస్సులతో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఐఏఎస్, ఐపీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సేవల్లో రాణించాలని ఆకాంక్షించారు. విద్యే వ్యక్తి భవిష్యత్తును నిర్మించే శక్తి అని పేర్కొంటూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఇంజాపూర్ జిల్లా పరిషత్

ఉన్నత పాఠశాలను ఆదర్శ విద్యాసంస్థగా తీర్చిదిద్దాలని, విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరై అల్పాహారం తీసుకుని విద్యాదేవిని దర్శించుకోవడం ద్వారా విద్య పట్ల మరింత ఆసక్తి, ఏకాగ్రత పెంపొందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న దాతలను ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, ఆదిభట్ల సర్కిల్ డీసీ సత్యనారాయణ రెడ్డి, ఎంఈఓ జగదీష్, తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు కోసిక ఐలయ్య, తుర్కయంజాల్ డివిజన్ అధ్యక్షుడు ఓర్సు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి, కాకుమాను సునీల్, మెత్తరి దర్శన్, నారని శేఖర్ గౌడ్, రేవల్లి యాదగిరి, నోముల కృష్ణ, సామ భీమ్ రెడ్డి, ముద్దగౌని రామ్‌మోహన్ గౌడ్, ముత్యాల రాజశేఖర్, కొంతం వెంకట్ రెడ్డి, బొక్క వంశీధర్ రెడ్డి, పున్న శ్రీనివాస్ నేత, డాక్టర్ రాగ్య నాయక్, చెన్నారెడ్డి, బోరో నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఫీజుల దోపిడీ : బిజెపి

ఉప్పల్, జూన్ 18 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రైవేటు జూనియర్ కళాశాల ఇష్టానుసారంగా ఫీజులు దోపిడీ జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం బిజెపి డివిజన్ అధ్యక్షుడు మార్నెని పణీందర్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ కాలేజీలలో ఫీజుల గురించి వసతులు గురించి ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బిజెపి అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, మార్నెని పణీందర్ తదితరులు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని పలు కళాశాలలో ఒకే తరగతిలో చదివే విద్యార్థులు నుండి యాజమాన్యులు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. విద్యా నియమావళికి విరుద్ధంగా ఒక వ్యాపార సంస్థలు చేస్తున్నట్టుగా విద్యార్థులను వేలం పాటలో పెట్టి బేరమాడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయించిన ఫీజు నిబంధనలు కాదని యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇంటర్మీడియట్ అడ్మిషన్‌లో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పేద

ఇంటర్‌బోర్డు అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మార్నెని పణీందర్ తదితరులు

మధ్యతరగతి మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన రిజర్వేషన్లు ప్రైవేట్ కళాశాలలో అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు శామీర్‌పేట ధర్మారెడ్డి, తిండేరు హనుమంతరావు, వై సత్యనారాయణరావు, ఎనుముల మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి తీగ విఠల్‌రావు, సీనియర్ నాయకులు బెక్కరి రవీందర్‌రెడ్డి, కాటేపల్లి రవీందర్ రెడ్డి, గడ్డం సాయికిరణ్, మల్లాపూర్ బిజెపి అధ్యక్షులు గూడూరు శైలేష్ రెడ్డి, సీతారాంరెడ్డి, సందీప్ యాదవ్, విజయ్ కుమార్, యాదగిరి, చారి మాధవ శ్రీనివాసరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కీలకం : డిసిపి డాక్టర్ అనురాధ

ఎల్.బి.నగర్, జూన్ 18 ప్రభాతవార్త:
సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత ముఖ్యమని ఎల్బీనగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) డాక్టర్ బి.అనురాధ పేర్కొన్నారు. సమాజాన్ని మరింత సురక్షితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని ఆమె కోరారు.నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోఆపరేటివ్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్‌జానీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీసురక్ష అవగాహన కార్యక్రమానికి డీసీపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల నగరంలోని పలు అపార్ట్‌మెంట్లు, నివాస గృహాల్లో చోటుచేసుకుంటున్న చోరీలు, హత్యలు వంటి ఘటనలను దృష్టిలో ఉంచుకుని మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో మే నెల నుంచి మీసురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతికాలనీ, అపార్ట్‌మెంట్, నివాస ప్రాంతాల్లో పనిచేసే సెక్యూరిటీ, హౌస్ కీపింగ్, గృహ సహాయకులు, డ్రైవర్లు తదితర సేవకుల వివరాలను సేకరిస్తున్నామన్నారు. ఇప్పటికే 2223మంది పోలీసుల ద్వారా 9,940 మంది సేవకుల వివరాలను నమోదు చేశామన్నారు. ఈ సమాచారంతో ఏదైనా నేర ఘటన జరిగినప్పుడు అనుమానితులను గుర్తించవచ్చన్నారు. ట్రాఫిక్ డీసీపీ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ కోటేశ్వరరావు, ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్‌జానీ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి అనురాధ

రంగనాథ స్వామి ఆలయంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రత్యేక పూజలు

కుషాయిగూడ, జూన్ 18,ప్రభాతవార్త
శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి దేవస్థానంలో వికారి శ్వారి క్రతు జీవహోత్తవ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా సర్కిల్ మీర్పేట్ ఎస్సీ కాలనీ మీర్పేట్ డివిజన్ పరిధిలోని మంగాపురం లో గల శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి ఆలయంలో ఏర్పాటుగోదాదేవి రంగనాథ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న వికారి శ్వారి క్రతు జీవహోత్తవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా , మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు అతిథులకు సాదర స్వాగతం పలికి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడిన ప్రజాప్రతినిధులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధార్మిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు మాజీ ఎమ్మెల్యే భేటీ సుభాష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గొల్లూరి అంజయ్య బిజెపి డివిజన్ అధ్యక్షులు మునిగంటి రామ్ ప్రదీప్ కుషాయిగూడ ఇన్స్పెక్టర్ ఎల్ భాస్కర్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్లు వెంకన్న సుధాకర్ రెడ్డి విజయ్ లు పాల్గొన్నారు.

గోదా రంగనాథ స్వామి ఆలయాన్ని సందర్శించిన గవర్నర్ దృశ్యం

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : నవారు మల్లారెడ్డి

సరూర్‌నగర్, జూన్ 18 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ కిందకు వచ్చే నాదర్‌గుల్ డివిజన్‌లోని కాలనీల్లో ప్రజలకు మౌళిక సదుపాయాలను కల్పించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సహకారంతో కృషి చేస్తున్నామని డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి స్పష్టం చేశారు. అల్మాస్‌గూడ షిర్డీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 5లో స్థానికులకు మంచి నీటిని సరఫరా చేయడానికి ఏర్పాటు చేస్తున్న పైప్‌లైన్ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మల్లారెడ్డి కాలనీలో పర్యటించి స్థానికులతో కలిసి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా మంచి నీటి సరఫరా లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. అయితే కాలనీ అసోసియేషన్ వారు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా బిఆర్ఎస్‌కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. గత నెల రోజుల క్రితం కాలనీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్‌తో పాటు స్థానిక కాలనీవాసులు మంచి నీటి సమస్యను తన దృష్టికి తేవడంతో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కెఎల్ఆర్‌కు నివేదించినట్లు వెల్లడించారు. దీంతో స్పందించిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి జల మండలి అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి అధికారులు కాలనీలో వాటర్ పైప్‌లైన్ పనులను ఎట్టకేలకు ప్రారంభించారని ఆయన అన్నారు. దీర్ఘకాలంగా ఉన్న మంచి నీటి సమస్యను పరిష్కరించినందుకు హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు, అసోసియేషన్ వారు కెఎల్ఆర్‌కు, నవారు మల్లారెడ్డికి, వాటర్ వర్క్స్ నాదర్‌గుల్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, సంతోష్, ప్రవీణ్, జానయ్య, కాలనీవాసులతో పాటు న్యూ మధురాపురి కాలనీ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు పనులను కాలనీవాసులతో కలిసి పరిశీలిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నవారు మల్లారెడ్డి

ఘనంగా ప్రారంభమైన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ఎల్.బి.నగర్, జూన్ 18 ప్రభాతవార్త: కొత్తపేట సౌభాగ్యపురంకాలనీలోని శ్రీఅలివేలువంగా పద్మావతి గోదాసమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయం పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం నుంచి శనివారం వరకు మూడు రోజుల పాటు అధ్యాయనోత్సవాలు నిర్వహిస్తారు. అనంతరం ఈనెల 21వ తేదీ నుంచి 26వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు స్వామివారి వాహన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రతిరోజు స్వామివారు ఒక వాహనంలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారు. ఉత్సవాలలో భాగంగా 24వ తేదీ బుధవారం బ్రహ్మోత్సవ కళ్యాణము కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వెంకటేశ్వరాకాలనీ వేల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

ప్రమాణస్వీకారం చేసిన నూతన కమిటీ

హుడాకాంప్లెక్స్,18 జూన్, ప్రభాతవార్త :
సరూర్‌నగర్ డివిజన్ లోని అతిపెద్ద కాలనీ అయినటువంటి శ్రీవెంకటేశ్వరకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (2026 నుండి2028)నూతన కమిటీ ప్రమాణస్వీకర మహోత్సవం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. అధ్యక్షునిగా గండు ధనంరెడ్డి, గౌరవ అధ్యక్షునిగా బోయిన మహేందర్‌యాదవ్, ఉపాధ్యక్షునిగా మునగాల నరేష్, ప్రధాన కార్యదర్శిగా పివిఎస్ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీలుగా వఢ్రీ సుబ్రమణ్యం, సప్పిడి గోవర్ధన్‌రెడ్డి, కోశాధికారిగా సోమ వెంకటేశ్వర్లు, సలహాదారునిగా తులసీ క్రిష్ణమూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శిగా టి.శ్రీనివాస్‌రావు, ఎక్సిక్యూటీవ్ కమిటీ మెంబర్లుగా టి.శ్రీనివాస్ కార్తిక్, ఎన్.గణేష్‌యాదవ్, జి.ప్రవీణ్‌కుమార్, ఎం. సుధాకర్‌చారి, కె.రవిగౌడ్, టి.నాగ అజయ్‌గోపి, సోమ ప్రవీణ్‌కుమార్, కె.నవీన్‌చంద్ర, ఎన్.ఎస్.వి.రవి, సిహెచ్.సురెందర్‌రాజు, చెన్న అనిల్, వి.ఎ.వంశీమోహన్, డి.వి.శ్రీనివాస్, ఎం.లింగరావులు ప్రమాణస్వీకారం చేశారు. ఎలక్షన్ అధికారి ఎం.శాంతి ప్రసాద్ గెలుపొందిన నూతన కమిటీచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ పెద్దలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మారోజు శ్రీనివాస్‌రావు, కనకారావు, సాయి కిరణ్, రవికుమార్, మురళికౌండిన్య, బోగేశ్వర్‌రావు, మాధవ రావులతో పాటు కాలనీ వాసులు కమిటీ కుటుంబ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టెట్‌సోరింగ్ కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించాలి

వినతిపత్రం అందజేస్తున్న జైన్‌బాబు తదితరులు

హుడాకాంప్లెక్స్,18 జూన్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర రోడ్డునరవాణా సంస్థలో టెట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీజిఎస్ఆర్‌టీసి టెట్‌సోరింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జైన్‌బాబు ఆధ్వర్యంలో సంస్థ గ్రేటర్ జోన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. డిపోలో, అడిట్‌లో సరిపడా ఎంప్లాయిస్‌లేక సెక్యూరిటీ డిపాజిట్ సకాలంలో చెల్లింపులు కావడంలేదని, గ్రేటర్ పరిధిలో బస్ కండెక్టర్ కాంట్రాక్టులు ఎగ్జిస్టింగ్ కాంట్రాక్టర్లకు ఇవ్వాలని, రాష్ట్రం మొత్తం ఒకే క్యాలెండర్ ఒకే విధంగా అడిట్ చేయాలని, ప్రొఫెట్ మార్జిన్ 7శాతం నుండి 15 శాతం ఇప్పించాలని, కాంట్రాక్టర్ నెల బిల్లుతో జత కలిసి సెక్యూరిటీ డిపాజిట్ చెల్లింపు చేయాలని డిపోలో గ్యారిబేజ్, స్క్రాప్ డంపింగ్ యార్డుకు తరలించడానికి భాధ్యత తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొనట్టు జైన్‌బాబు తెలిపారు.వినతి పత్రం సమర్పించిన వారిలో ఉపాధ్యక్షులు ఎం.డి.హఫీజొద్దిన్, అర్జున్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎన్.సుభాష్, జాంట్ సెక్రెటరిలు ఎం.చందు ముదిరాజ్, సిరిపురం అశోక్, అడ్వైజర్ పటన్ ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు

కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

ఎల్.బి.నగర్, జూన్ 18 ప్రభాతవార్త:
చైతన్యపురి డివిజన్ పరిధిలోని న్యూదిల్‌సుఖ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో జయచంద్రరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ తరగతులు నిర్వహించారు.మహిళలు ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా జయచంద్రరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మహిళలు కు